TIMES OF VARTHA (26-07-2025)_times of varha main (13-2).qxd 7/26/2025 6:51 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శనివారం, 26 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 363 పేజీలు 08 వెల : 6/-


## రేవంత్ రెడ్డి ప్రభుత్వం

# పచ్చి దళిత గిరిజన వ్యతిరేకి

- కామారెడ్డి సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ
- కాంగ్రెస్ మ్యానిఫెస్టో రేవంత్ ప్రభుత్వ చేతిలో రాష్ట్రంలోని అన్ని వర్గాలు మోసపోయాయి
- ఖర్గే సాక్షిగా చేసిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అమలుచేయకుండా రేవంత్ దగా చేశాడు
- రాష్ట్ర ఆదాయాన్ని పెంచే సత్తా లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణను మళ్లీ బాగుచేసుకోవాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిందే





టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / కామారెడ్డి జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పచ్చి దళిత గిరిజన వ్యతిరేకి అని భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని కేసీఆర్ సాకారం చేశారని చెప్పారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ పోరాడితేనే అంబేద్కర్ రాజ్యాంగం ఆధారంగా తెలంగాణ వచ్చిందన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ లో నిర్వహించిన దళిత ఆత్మగౌరవ గర్జనలో పాల్గొన్న కేటీఆర్, చేవేళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అమలుచేయకుండా దళిత, గిరిజనులపై అణిచివేతకు పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా వదిలి పెట్టమన్నారు. జై తెలంగాణ, జై భీమ్ నినాదాలతో ప్రసంగం మొదలు పెట్టిన కేటీఆర్.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అన్నారు. వేములవాడ పర్యటనలో ఒక్క ప్లేటు భోజనానికి లక్షా 35 వేల రూపాయలు ఖర్చు చేసిన రేవంత్ రెడ్డి గురుకులాల్లోని దళిత, బహుజన బిడ్డలకు వంద రూపాయలతో మంచి భోజనం ఇవ్వలేకపో తున్నాడని విమర్శించారు. గురుకులాల్లో రేవంత్ ప్రభుత్వం పెడుతున్న విషం తిని ఇప్పటికే వందలాది విద్యార్థులు చని పోయారన్నారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి న లింగంపేట బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పోలీసుల చేతిలో అవమానానికి గురైన సాయిలును కేటీఆర్ ఘనంగా సన్మానించారు. రాబో యే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడిస్తేనే అహం కారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులకు బుద్ధి వస్తుంద న్నారు. సాయిలుకు జరిగిన అవమా నం యావత్ తెలంగాణ సమాజా నిది అన్న కేటీఆర్, అందుకు కచ్చితంగా బదులు తీర్చుకుంటా మన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ఎంతో ముందు చూపుతో అంబేద్కర్ పెట్టిన ఆ ఆర్టికల్ కారణంగానే తెలంగాణ కల సాకారం అయిందన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఉద్యమించారని తెలిపారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ కొట్లాడితే బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ఆధారంగా తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని గుర్తు చేశారు. అంబేద్కర్ ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని చెప్పారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళితబంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారన్నారు. దళితబంధు పేరుమీద కేసీఆర్ 10 లక్షల మాత్రమే ఇస్తున్నారని, తాము అధికారంలోకి వస్తే 12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క లు ప్రకటించారన్నారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26% శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారు. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిదని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని ఆయన వాపోయారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడన్నారు. అరకొరగా రైతు బంధు వేసి సంబరాలు చేసుకోమంటున్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇదని అసహనం వ్యక్తం చేశారు. కెసిఆర్ రైతులకు 10,000 ఇస్తే తాము 15000 ఇస్తామన్నారని, ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను 4000 చేస్తామన్నారని, కెసిఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడని, తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారు.

మిగతా 8లో..

## కులగణన చూసి గర్విస్తున్నా..



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రత్యేక తెలంగాణ నిర్మాణానికి సోనియాగాంధీ చేసిన కృషి, తెలంగాణ ప్రజలతో, భాష సంస్కృతితో తమ ఆత్మీయ బంధాన్ని మరింత బలోపేతం చే సిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ఈరోజు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి తనకు అపార గర్వం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సామాజిక–, ఆర్థిక, జాతి సర్వే ప్రామాణికత, సమావేశం, సంప్రదింపులతో కూడిన విధానాన్ని తీసుకు న్న తీరు దేశవ్యాప్తంగా వచ్చే జనగణనలకు మార్గదర్శకంగా నిలుస్తుందని రాహుల్‌గాంధీ తన ట్వీట్‌లో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా సంస్థల్లో వెనుకబడిన తరగతులకు (ఓబిసి) 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ రిజర్వేషన్ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురుచూస్తోందని, తెలంగాణ మోడల్ అనేది దూరదృష్టితో కూడుకుందని రాహుల్ పేర్కొన్నారు. ఇది సామాజిక న్యాయం 2.0 –భారతదేశ భవిష్యత్‌ను నిర్మించే మార్గాన్ని నిర్వచించే దశగా నిలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు.

## వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం

### తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఇందిరాగాంధీ జయంతి (నవంబరు 19) నాటికి రాష్ట్రంలో వెయ్యి అంగన్‌వాడీల భవనాలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. అదనపు నిధులు అవసరమైతే.. మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సచివాలయంలో అంగన్‌వాడీ కేంద్రాల పని తీరుపై నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం అందించాలని, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కాగా, టీజీపీఎస్సీ ద్వారా సీడీపీవోలుగా ఎంపికైన 23 మందికి సచివాలయంలో మంత్రి సీతక్క నియామక పత్రాలు అందజేశారు.. ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు. కాగా, వానాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీతక్క సూచించారు. జిల్లాల అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీపీవోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్‌లైన్లను నిత్యం పరిశీలించాలని, పైపుల లీకేజీలను నివారించాలని సూచించారు.

# ముస్లింల కోసమే బిసి రిజర్వేషన్లు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



బిసి రిజర్వేషన్ల పేరిట ముస్లింలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేసిందని బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర బొగ్గు గ నుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతరులకు నీతులు చెప్పే ముందు తన పదవికి రాజీనామా చేసి బిసిని ముఖ్యమంత్రి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐసిసి ఒబిసి సెల్ ఢిల్లీలో నిర్వహించిన ఒబిసిల సమావేశంపై కేంద్ర మంత్రి కిషన రెడ్డి తీవ్రంగా ప్రతిస్పందించారు. శుక్రవారం కిషన్ రెడ్డి ఢిల్లీలో తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ 42 శాతం రిజరేషన్లు బిసిలకు కల్పిస్తామని చెబుతున్నప్పటికీ అందు లో పది శాతం ముస్లింలకు కల్పిస్తే, మిగిలేది 32 శాతమేనని అన్నారు. గతంలో బిసిలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లు 32 శాతానికి తగ్గుతాయని ఆయన తెలిపారు. ఏదో బిసిలను ఉద్ధరించినట్లు ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భుజాలు చరుచుకుంటున్నారని ఆయన విమర్శించారు. బిసి రిజర్వేషన్ల పేరిట ముస్లింలకు లబ్ది చేకూర్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. బిసిలను మోసం చేసేలా మీరు తూతూ మంత్రపు సర్వేలు చేయడం తమ వల్ల కాదని, తాము నిజాయితీగా జనగణనతో పాటు కులగణన సర్వే చేయనున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా కుల గణనను రాజ్యాంగబద్ధం చేసి, భవిష్యత్తులో బిసిలకు న్యాయం చేస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భరోసా ఇచ్చారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఒక్క బిసిని కూడా ముఖ్యమంత్రి చేయలేదని ఆయన దుయ్యబట్టారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క బిసిని కూడా ప్రధానిని చేసిన పాపాన పోలేదన్నారు. కేంద్ర మంత్రివర్గంలో అనేక మంది బిసి ఎంపీలకు స్థానం కల్పించడం జరిగిందని, బిసి కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించిందీ బిజెపినే అని ఆయన ఉదహరించారు. అత్యధిక మంది బిసి, ఎస్‌సి, ఎస్‌టి ఎంపీలను

మిగతా 4లో..

# ఐదో రోజూ స్తంభించిన పార్లమెంట్

### ఉభయ సభలు సోమవారానికి వాయిదా

### ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు కేంద్రం సుముఖం



న్యూఢిల్లీ : పార్లమెంట్ ఉభయ సభలు ఐదో రోజూ కూడా ప్రతిపక్షాల ఆందోళనతో స్తంభించాయి. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ (ఎస్‌ఐఆర్) ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. 53 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతున్నారని, ఇది రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై మోడీ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఉద్దేశపూర్వకంగా జరుపుతున్న దాడి అని విమర్శలు గుప్పించారు. దీంతో సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనతో ఉభయసభలు సోమవారానికి వాయిదా పడ్డాయి. ఉభయ సభలు శుక్రవారం ఉదయం 11 గంటలకు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఎంపీలు ఆందోళనకు దిగారు. వాయిదా తీర్మానాలపై చర్చకు ఎంపీలు పట్టుబట్టారు. ముఖ్యంగా బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై చర్చించాలని డిమాండ్ చేశారు. సభలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ప్రతిపక్షాల ఆందోళనతో ప్రారంభమైన నిమిషాల్లోనే సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది. ఎలాంటి చర్చా లేకుండానే మధ్యాహ్నం 2 గంటల వరకూ సభను వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. తిరిగి ప్రారంభమైన సభలోనూ పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదు. దీంతో సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ అదే పరిస్థితి కొనసాగింది. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడి ఘటనలపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ రెండు అంశాలపై చర్చించాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. దాంతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలగడం, వరుసగా పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడుతూ

మిగతా 7లో..

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007 తెలుగు దిన పత్రిక www.timesofvartha.com
జనరల్ న్యూస్ GENERAL NEWS
శనివారం, 26-07-2025


## నామవరంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నామవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత అవగాహనా కార్యక్రమంవిజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలోవిద్యార్థులకు సైబర్ నేరాలు, సేవింగ్స్ యొక్క ప్రాముఖ్యత, జీరో బ్యాలెన్స్ అకౌంట్లు వంటి కీలక అంశాలతో పాటు ఇతర మూల భూమికల బ్యాంకింగ్ సేవల గురించి అవగాహన కల్పించబడింది. పాఠశాల విద్యార్థులకు గురించి అవగాహన కల్పించడం చాలా అవసరం మరియు సమయోచితమూ కూడా. ఇది వారు జీవితంలో ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించేందుకు బలమైన పునాది వేస్తుంది. ఆర్థిక లిటరసీ అనేది ధనాన్ని ఎలా సంపాదించాలి, ఆదా చేయాలి, ఖర్చు చేయాలి, పెట్టుబడి పెట్టాలి, అప్పులు తీసుకోవాలి మరియు తిరిగి చెల్లించాలి అనే విషయాలపై అవగాహన కలిగి ఉండటమే. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నాగులవంచ సముదాయం నుండి ఫీల్డ్ ఆఫీసర్, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్, మరియు పాఠశాల ఉపాధ్యాయవర్గం చురుకుగా పాల్గొన్నారు.

## సీతంపేటలో చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక, ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కా సిఫార్సు మేరకు సీతంపేట గ్రామంలో పంబ జ్యోతి కి మంజరైన సియం రిలీఫ్ ఫండ్ చెక్ సుమారు 23000/- వేల రూపాయల చెక్ ను పంపిణి చేసిన శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, ఉపాధ్యక్షులు నారపోగు మల్లయ్య,మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలూరి పుల్లారావు, పోలూరి శ్రీను,మాజీ వార్డ్ మెంబెర్ షేక్ హుస్సేన్,ఇందిరమ్మ కమిటి సభ్యులు జాల శ్రీను, కాంపటి వెంకటేశ్వర్లు, ఆవుల బాబు, సారిక బాబు, నర్సింగుల భిక్షమయ్య, కాశిమల బాబు, సాలె నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు కాంగ్రెస్ తోడు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

జగన్నాథపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ముగ్గులు పోసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు. చింతకని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో పార్టీ అధికారంలో ఉండి పేదవాళ్ల గురించి ఆలోచన లేకుండా ఇల్లు కట్టిస్తానని మాయమాటలతో పేద ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదవాళ్లు గురించి ఆలోచించింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని అన్నారు. ఈరోజు ప్రతి పేదవాడు పేదంటి కల నెరవేర్చాలని ఆలోచనతో ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలతో పేదవాడికి ఇల్లు కట్టించి ఇవ్వటం జరుగుతున్నది. తెలిపారు. కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున,గ్రామ కార్యదర్శి కృష్ణమాచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు అరువురి వెంకటేశ్వర్లు. తోటకూరి హరీష్. తన్నీరు పుల్లయ్య. తాళ్లూరు రమేష్. సింగ్ కిషోర్. గ్రామ ఉపాధ్యక్షుడు యరమాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి 102 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### నల్లగొండ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సలీం సూర్యాపేట మేనేజర్ శివరాం



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి చుట్టు పక్క గ్రామాల గర్భిణీలు బాలింతలు 102 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సలీం సూర్యాపేట జిల్లా మేనేజర్ శివరాం కోరారు. రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తుంగతుర్తి మండలంలోని పరిసర గ్రామాల గర్భిణీలను బాలింతలను శుక్రవారం ప్రాథమిక ఆసుపత్రికి తరలించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి 102 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ఉచితంగా ప్రసవాలతో పాటు వైద్య సేవలు పొందవచ్చు అని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో 102 సిబ్బంది వెలుగు ఉపేందర్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు

### బోధన్,సాలుర లో రేషన్ కార్డులు పంపిణీ...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. బోధన్, సాలూర మండల కేంద్రాలలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి లు లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సాలూరలో టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ మండలానికి చెందిన 108 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు. బోధన్ లో లయన్స్ కంటి ఆసుపత్రి మీటింగ్ హాల్ లో బోధన్ మండలానికి చెందిన 665 కుటుంబాలకు కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 2.50 లక్షల రేషన్ కార్డులు మాత్రమే అందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలోనే 6 లక్షల పైచిలుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకనూ అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. అయితే అర్హులైన వారికే కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వారితో సమానంగా నిరుపేదలు కూడా సన్న బియ్యంతో కూడిన భోజనం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాన్ని భరిస్తూ అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఐకేపీ,మెప్మా ద్వారా లక్ష రూపాయల వరకు రుణాలు కూడా అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ముఖ్యంగా నీటి వసతి, బాలబాలికలకు వేర్వేరుగా టాయిలెట్స్ నిర్మాణానికి రూ. 22 కోట్ల నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు. రైతులకు కూడా ప్రభుత్వం ఇతోధికంగా మేలు చేకూరుస్తోందని అన్నారు. రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకు బదులుగా అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 11,852 కొత్త రేషన్ కార్డులతో పాటు 84,232 మంది కొత్త సభ్యుల పేర్లను రేషన్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. దీంతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించిన కలెక్టర్, అర్హులైన వారు ఇంకనూ మిగిలి ఉంటే ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, అదే సమయంలో అనర్హులకు కార్డులు రాకుండా పకడ్బందీగా వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని హితవు పలికారు. ఆయా దశలను అనుసరిస్తూ వెంటదివెంట బిల్లులను వారి ఖాతాలలో జమ చేస్తున్నామని, ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా, లక్ష రూపాయల రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. లీకేజీలు, ఫ్లోరింగ్ వంటి వాటికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని అధి కారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి,తహసీల్దార్ విఠ్ఠల్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్,నాయకులు నాగేశ్వర్ రావు, తూము శరత్ రెడ్డి,శంకర్,స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఇల్లు ముట్టడి యత్నం ఉద్రిక్తం



### విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇంటి ముట్టడి యత్నం ఉద్రిక్తతకు అద్దాలు తీసింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి ఆందోళనకారులను చదరగొట్టి అరెస్టు చేశారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. గౌతమ్ కుమార్ జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో పిడిఎస్యు, ఏఐఎఫ్డిఎస్




ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇల్లు ముట్టడి కార్యక్రమంలో పోలీసులకు విద్యార్థి నాయకులకు తోపులాట జరిగింది. అనంతరం పిడిఎస్యు, ఏఐఎఫ్డిఎస్ విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేసి 4వ టౌన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆర్. గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని, మౌలిక సదుపాయాలు లేక ప్రభుత్వ స్కూల్స్ డేంజర్ జోన్ లో ఉన్నాయన్నారు. గత నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్స్ బకాయిలు 8000 కోట్లు విడుదల చేయాలని, నూతన జాతీయ విద్య విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయొద్దని, నర్సరీ నుంచి ఇంజనీరింగ్ వరకు ఫీజులను నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న డిఈఓ, ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. కార్తీక్, సహాయ కార్యదర్శి ప్రిన్స్, ఏఐఎఫ్డిఎస్ జాతీయ కన్వీనర్ మైత్రి రాజశేఖర్, జిల్లా నాయకులు మనోజ్, సాయినాథ్, రాహుల్, శ్రీకాంత్, నగర నాయకులు సాయికిరణ్, దుర్గాప్రసాద్, మోసిన్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయి..





### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లాలో వానాకాలం పంటల సాగుకు అవసరమైన యూరియా ఎరువులు పుష్కలంగా ఉన్నాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఎరువుల విషయంలో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డుల ప్రకారం ఎరువుల నిల్వలు ఉన్నాయో లేదో స్వయంగా పరిశీలించారు. ఎరువులు కొనుగోలు చేయడానికి వచ్చిన రైతులను అడిగి,వారికి సరిపడా ఎరువులు అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు. జిల్లాలో ప్రస్తుతం 11వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి జిల్లాకు ఎరువుల స్టాక్ వస్తుందని, అన్ని ప్రాంతాల్లో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎరువుల కొరత రాకుండా పర్యవేక్షి స్తున్నామని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు కూడా తమకు ఎరువులు పూర్తి స్థాయిలో అందుతున్నాయని,ఎలాంటి కొరత లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, కలెక్టర్ రైతులను ఉద్దేశించి వరికి ప్రత్యామ్నాయంగా అధిక లాభాలు అందించే ఆయిల్పామ్ పంట సాగు వైపు దృష్టి సారించాలని సూచించారు. ఈ పంట సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోందని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఈ తనిఖీలో కలెక్టర్తో పాటు సొసైటీ చైర్మన్ పోలమాల్కరెడ్డి,వ్యవసాయ అధికారి సిద్ధిరమేశ్వర్,తహసీల్దార్ దత్తద్రి, ఎంపిడిఓ శంకర్, సెక్రటరీ రాజారాం, సిబ్బంది ఉన్నారు.

## 27న జిల్లాస్థాయి యోగాసన ఎంపికలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27న ఆదివారం జిల్లా స్థాయి యోగాసనా పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎక్కొండ ప్రభాకర్, టీ. బాల శేఖర్ తెలిపారు. ఈ ఎంపికలు జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల దయానంద యోగ కేంద్రంలో సీనియర్ విభాగానికి ఏ, బి, సి గ్రూపులలో యోగాసన ఎంపికలు ఉంటాయన్నారు. ఈ ఎంపికల్లో పాల్గొనేవారు ఉదయం 10.30 గంటలకు రిపోర్ట్ చేయాలన్నారు .ఎంపికలు నిర్వహించే వయోపరిమితుల గ్రూపులు ఈ విధంగా ఉన్నాయి 18ం నుంచి 28 ఏళ్ల వరకు, 28ం నుంచి 35 వరకు, 35ం నుంచి 45 వరకు, 45ం నుంచి 55 ఏళ్ళ వరకు పురుషులు, మహిళల కోసం ఈ ఎంపికలు ఉంటాయన్నారు. ఈ ఎంపికల కేటగిరీలు ఈ విధంగా ఉన్నాయి. ట్రెడిషనల్ యోగాసన, ఫార్వర్డ్ బెండింగ్ యోగాసన, బ్యాక్ బెండింగ్ యోగాసన, ట్విస్టింగ్ యోగాసన, లెగ్ బ్యాలెన్స్ యోగాసన, హ్యాండ్ బ్యాలెన్స్ యోగాసన, ఆర్టిస్టిక్ యోగాసన సింగల్, ఆర్టిస్ట్ యోగాసన ఫెయిర్, రిథమిక్ యోగాసన ఫెయిర్ అంశాలలో యోగాసనాలు చేయాల్సి ఉంటుంది అన్నారు. ఈ పోటీల్లో మెరుగైన ప్రతిభ



కనబరిచిన వారు ఆగస్టు 7, 8 తేదీలలో అదిలాబాద్ జిల్లాలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి యోగాసన ఛాంపియన్షిప్లో ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఇతర వివరాల కోసం టి. బాలశేఖర్ 9440031945, జి. సంగీత, 9849420803 ఏం. రఘువీర్, 9849444941 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
26-07-2025



# ప్రసూతి సంరక్షణ, పిల్లల రోగ నిరోధకత పై అవగాహన చాలా ముఖ్యం

### ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణురాలు

### డాక్టర్ అలకనంద లాహోటి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రసూతి సంరక్షణ, పిల్లల రోగ నిరోధకత పై అవగాహన చాలా ముఖ్యమని ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ అలకనంద లాహోటి సూచించారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానిక ప్రగతి నగర్ లో గల తక్ష మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మాత శిశు సంరక్షణ పై అవగాహన సదస్సు, గర్భిణులకు పోషక ఆహార పదార్థాల వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అగర్వాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి తక్ష ఆసుపత్రి ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ అలకనంద లాహోటి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ముఖేష్ లాహోటీ వక్తలుగా హాజరై సందర్శకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో తల్లి ఆరోగ్యం, ప్రసవానంతర సంరక్షణ, సురక్షితమైన డెలివరీ, నవజాత శిశువుల సంరక్షణ, ఇమినైజేషన్, తల్లిపాల ప్రాముఖ్యత వంటి అంశాలపై గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లల తల్లులకు క్లుప్తంగా వివరించారు. మాతా శిశు సంరక్షణ సంబంధించిన అంశాలతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న గర్భిణీ స్త్రీలకు పోషకాలతో కూడిన పండ్లను, న్యూట్రిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గోవింద్ ఝువర్, కోశాధికారి జుగల్ జాజు, కార్యక్రమ కార్యనిర్వహణ అధికారి జుగల్ సోని, డాక్టర్ వి. కిరణ్ కుమార్, డాక్టర్ రాహుల్ సామల, బెజుగం అశోక్, శ్రీరామ్ సోనీ, సతీష్ షహ, విజయరావు, డి. రమేష్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమెన్స్ కాలేజ్ కు మూడు అంశాలలో ఐ ఎస్ ఓ సర్టిఫికెట్ గుర్తింపు

### సర్టిఫికెట్లు అందజేసిన మేనేజింగ్ డైరెక్టర్ అలపాటి శివయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల ఉమెన్స్ కాలేజీకి 3 అంశాలలో ఐ ఎస్ ఓ సర్టిఫికెట్ గుర్తింపు లభించింది. హైదరా బాదులోని హెచ్ వై ఎం ఇంటర్నే షనల్ సర్టి ఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అల పాటి శివయ్య బృందం కళాశాలను సందర్శించారు. ఇందులో క్వాలిటీ స్టాండర్డ్(ఐఎఒ 9001:2015), ఎన్విరాన్మెంటల్ స్టాండర్డ్ ( ఐ ఎస్ ఓ 14001:2015), ఎనర్జీ స్టాండర్డ్ ( ఐ ఎస్ ఓ 50001:2018) సర్టి ఫికెట్లను ప్రిన్సిపల్ డాక్టర్ కే.భారతి రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి కరస్పాండెంట్ కె.కిషన్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి జి. పద్మనాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన ఆపరేటర్లకు సొమ్ములు చెల్లించండి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామజిక రాజకీయ కుల సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్లైన్ చేసిన ప్రైవేట్ కంప్యూటర్స్ ఆపరేటర్స్ కు పారితోషకం చెల్లించాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి ఆపరేటర్లు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాలురా మండల కేంద్రానికి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు ఆపరేటర్లు తమసమస్య వివరించారు.కుల గణన సర్వే ఆన్ లైన్ ప్రక్రియ మొదలు చేసినప్పుడు అధికారులు ఒక్కో దరఖాస్తుకు 30 రూపాయల చొప్పున చెల్లిస్తామని అధికారులు తెలిపారు అన్నారు.ఆన్ లైన్ డేటా పూర్తి అయిన నెలలోపు డబ్బులు ఇస్తామని అన్నారని అన్నారు.పది నెలలు గడుస్తున్నా నేటి వరకు పనిచేసిన డబ్బులు రాలేదని వివరించారు.అధికారులకు అడిగితే పైనుంచి రాలేదని దాట వేస్తున్నారని ఆపరేటర్లు కలెక్టర్ కు వివరించారు.

# ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభసాటి... ఉద్యాన శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అత్యధిక లభాలు ఆర్జించవచ్చని, ఈ పంట లాభసాటిదని ఉద్యాన శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కల్యాపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ రైతు నవాతే సురేష్ పొలంలో తొలి ఆయిల్ పామ్ గెలల కోత, సేకరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రియునిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన ఈ కార్యక్రమానికి రైతులు, అధికారులు అధిక సంఖ్యలో హాజరై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ... దేశంలో పామాయిల్‌కు భారీ డిమాండ్ ఉందని తెలిపారు. వంట నూనెగా, బేకరీ ఫుడ్స్,కాస్మెటిక్స్ తయారీలో దీనిని విరివిగా ఉపయోగిస్తున్నారని వివరించారు. నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుతం 5,600 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని ఆయన వెల్లడించారు.మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ పంటను ఒక్కసారి నాటితే నాలుగో సంవత్సరం నుంచి 30 ఏళ్ల వరకు నిరంతరాయంగా నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఎకరానికి కనీసం 8 నుంచి 12 టన్నుల దిగుబడితో సుమారు రూ. 2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ పంటకు కోతులు, అడవి పందుల వల్ల నష్టం ఉండదని, అధిక వర్షాలకు కూడా తట్టుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. మొదటి మూడు సంవత్సరాలు మొక్కలు నాటిన తర్వాత, మధ్యలో పత్తి, మొక్కజొన్న, సోయా, కూరగాయలు వంటి అంతర పంటలను పండించు కోవచ్చని ఆయన రైతులకు సూచించారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు,అమ్మకాలు ప్రభుత్వం నుంచి కూడా ఆయిల్ పామ్ సాగుకు అనేక ప్రోత్సాహకాలు ఉన్నాయని శ్రీనివాస్ తెలిపారు.ఎన్ఎంఈఓ-ఓపి స్కీం కింద మొదటి నాలుగు సంవత్సరాలు ఎకరానికి రూ. 4,200 చొప్పున రైతుల ఖాతాల్లో జమ అవుతుందని ఆయన వివరించారు. మొక్కల మీద 90% సబ్సిడీతో పాటు ఇతర ప్రోత్సాహకాలు 80% నుంచి 100% వరకు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ పంటకు చీడపీడల బెడద తక్కువని, దళారీ వ్యవస్థ లేదని, నేరుగా ఆయిల్ పామ్ కంపెనీలకే విక్రయించుకోవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 60 నుంచి 70 మంది రైతుల వద్ద మొత్తం 80 టన్నుల గెలలను కొనుగోలు చేసి, వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా రైతు నవాతే సురేష్ మాట్లాడుతూ, తాను ఆరు ఎకరాల్లో గత నాలుగు సంవత్సరాలుగా ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నానని, కంపెనీ వారు చెప్పినట్లుగానే నాలుగో సంవత్సరంలో దిగుబడి ప్రారంభమైందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి వహిద్, జిల్లాకు చెందిన ప్రముఖ సమాజ సేవకులు, రైతుసోదరులు, ప్రియునిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అధికారులు డిజిఎం మల్లేశ్వరరావు, జోనల్ మేనేజర్ రోహిత్, జిల్లా మేనేజర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాభావ నివారణకు మొక్కలు నాటాలి

### లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు పుష్పలత పిలుపు...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వర్షాభావ పరిస్థితులను నివారించడానికి ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని ఎడపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు పుష్పలత పిలుపునిచ్చారు.శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు చెట్లు అత్యవసరమని, ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులకు చెట్లు తగినన్ని లేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలను నాటి, వాటి సంరక్షణ బాధ్యతలను స్వీకరించాలని ఆమె కోరారు.పర్యావరణ పరిరక్షణకు, వర్షాభావ నివారణకు మొక్కల పెంపకం ఎంత ముఖ్యమో తెలియజేశారు.మొక్కలు నాటిన అనంతరం, అంగన్‌వాడీలోని బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ మెర్సీ, డిసి గంగారెడ్డి, సభ్యులు ప్రకాష్, మనోజ్ తో పాటు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మహిళలకు, పిల్లలకు అండగా భరోసా కేంద్రం

### పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



భరోసా కేంద్రం సేవలను మరింత విస్తరించి బాధితుల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడించారు. బాధిత మహిళలకు, పిల్లలకు సహాయం మెరుగైన సేవలు అందిస్తూ భరోసా కేంద్రం అండగా నిలుస్తుందన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలో భరోసా కేంద్రంలో నమోదైన పోక్సో, రేప్ కేసులలో ఏడు మంది బాధిత పిల్లలకు, మహిళలకు భరోసా కేంద్రంతరపున చెక్కులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా మహిళలకు మనో ధైర్యం, న్యాయం అందించడం పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యాలలో ఒకటి బాధిత మహిళలకు, పిల్లలకు ఆర్థిక సాయం కోసం భరోసా కేంద్రం తరపున చెక్కులు అందజేయడం ద్వారా వారి పునర్వాసానికి మనదైన తోడ్పాటు అందించినందుకు సంతృప్తిగా ఉందని, ప్రతీ మహిళా, పిల్లలు భద్రతగా గౌరవంగా జీవించాలన్నదే మా అభిలాష అన్నారు. భరోసా కేంద్రం సేవలను మరింత విస్తరించి బాధితుల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ జి. రోజా, లీగల్ అడ్వయిజర్ దయాణ గీతిక, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ పుష్పావతి, మౌనిక, సవిత, ఎ.ఎన్.ఎమ్ లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కళాశాలలో ఘనంగా గురుపూజ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సింగరేణి మహిళ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో శుక్రవారం భారతీయ శిక్షాణ్ మండలి ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి తెలంగాణ ప్రాంత విద్యాలయ ప్రముఖ్ ప్రొఫెసర్ డాక్టర్ కే మధుకర్, తెలంగాణ ప్రాంత శిక్షాణ్ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ డి మాధురి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథులను,ఇతర అధ్యాపకులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రొఫెసర్ మధుకర్ మాట్లాడుతూ,గురువు యొక్క విశిష్టతను,గురువుల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ప్రొఫెసర్ మాధురి మాట్లాడుతూ, నేటి తరం యువతకు గురువుల పట్ల, పెద్దల పట్ల భక్తిశ్రద్ధలు లేవని, ఎవరికి గౌరవం ఇవ్వడం లేదన్నారు. చాలా మంది యువతరం చెడు వ్యసనాలకు బానిసై, చెడు మార్గంలో నడుస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని, మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హీరాలాల్, ప్రిన్సిపల్ చందు యాదవ్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "పెన్షనర్ల మానవహారం"

### మధ్య తరగతి ఉద్యోగుల పొట్ట కొట్టేందుకే కేంద్రం ఈ చట్టాలు తీసుకొస్తుంది

### తెలంగాణ ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఎన్టీఆర్ స్టాచ్యూ వద్ద పెన్షనర్లు పెద్ద ఎత్తున మానవహారాన్ని నిర్మించి ధర్నా చేపట్టారు. 2026 నుంచి కేంద్ర ప్రభుత్వం పాత - కొత్త పెన్షనర్ల మధ్య చీలిక తెచ్చే ప్రయత్నం ప్రారంభించిందని,8వ పే కమిషన్ ఇంతవరకు ఏర్పాటు చేయలేదని నాయకులు అన్నారు.అందుకు నిరసనగా ఫోరమ్ ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు తీసుకున్న నిర్ణయం ప్రకారం టాప్రా రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు మన - మన నిజామాబాద్ జిల్లాలో కూడా శుక్రవారం ఎన్టీఆర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున పెన్ష నర్లు మానవహారాన్ని నిర్మించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ మానవ హారాన్ని ప్రారంభిస్తూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు మాట్లాడుతూ మధ్యతరగతి ఉద్యోగుల పొట్ట కొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చట్టాలు తీసుకొస్తుందని దీనికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ మానవహారంలో జిల్లా కార్యదర్శి మదన్మోహన్, నిజామాబాద్ అధ్యక్షుడు శిరప హనుమాన్లు, ఫారెస్ట్ రాధా కిషన్, జిల్లా పురుషోత్తం, కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల యూనియన్ నాయకులు ప్రతాపరెడ్డి, హుస్సేన్, జిల్లా నాయకులు పుష్పవల్లి, లలిత, ప్రసాద్, వెంకట్రావు, సిర్ప లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ధర్నాకు కదలిరావాలని టియుసీఐ పిలుపు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 31న నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నామని ఆధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టియుసీఐ రాష్ట్ర కమిటీ నాయకులు బి.మల్లేష్ పిలుపునిచ్చారు.శుక్రవారం నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలం, ఠాణాకలాన్ గ్రామంలో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో మల్లేష్ మాట్లాడుతూ.నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ, రాష్ట్రంలోని కార్మికుల వేతనాలు మాత్రం పెరగకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాల సవరణ చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మల్లేష్ తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను సవరించి, కనీసం రూ. 26,000 వేతనం ఇవ్వాలని, వెయ్యి బీడీలకు రూ. 500 చెల్లించాలన్నారు. 50 సంవత్సరాల వయస్సు తరువాత కార్మికులకు ఇచ్చే పెన్షన్‌ను రూ. 9,000 కు పెంచాలని, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవనభృతిని చెల్లించాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్. సావిత్రి, సవిత, లక్ష్మి, గంగామణి, సునంద, సౌమ్య, అనురాధ, లావణ్య, పార్వతి, పద్మ తదితరులతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి సాధించాలి

**ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**సౌత్ సెంట్రల్ జోన్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్ నాగేశ్వరరావు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో భూగర్భ గనులు, విభాగాలలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ, ఉత్పత్తి సాధించాలని హైదరాబాద్ రీజియన్ 2, సౌత్ సెంట్రల్ జోన్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్ నాగేశ్వరరావు సూచించారు. ఏరియాలోని ఇల్లందు క్లబ్బులో శుక్రవారం 23వ ఏరియా లెవెల్ (మందమర్రి,బెల్లంపల్లి) త్రైపాక్షిక సేఫ్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిజిఎంఎస్ అధికారులు, సింగరేణి డైరెక్టర్లు, అధికారులు, సింగరేణి రక్షణ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు రక్షణ ప్రతిజ్ఞ గా చేశారు. అనంతరం గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగులు, అధికారుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులకు రక్షణ పై పలు సలహాలు, సూచనలు




అందజేశారు. అనంతరం డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్ నాగేశ్వరావు మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగికి రక్షణ సూత్రాలు తెలియాలన్నారు. వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణతో పని చేయించాలని సూచించారు. ఏరియాలో ప్రమాదాలు జీరో పర్సంటేజ్ సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఉపరితల, భూగర్భ గనుల్లో ప్రమాదాలు జరగకుండా నివారించ డానికి కావలసిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిష్ణాతులైన ఉద్యోగులకు సునిశితమైన ప్రదేశాల్లో పనికి నియమించాలని సూచించారు. అనంతరం సింగరేణి డైరెక్టర్ పిపి కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సింగరేణిలో రక్షణ చర్యలపై యాజమాన్యం పక్కడ్బందీగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఉద్యోగులు, అధికారులు కలిసికట్టుగా రక్షణ సూత్రాలు పాటిస్తూ, ఉత్పత్తి సాధించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కార్పొరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా రక్షణ పై ఉద్యోగులు అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ, ముందుకు సాగుతున్నట్లు వివరించారు. రక్షణపై సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను ప్రతి గనిలో పనిచేస్తున్న ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, గనుల్లో రక్షణ ఏర్పాట్లపై తీసుకుంటున్న చర్యలపై డిజిఎంఎస్ అధికారులకు వివరించారు. రక్షణ చర్యల్లో భాగంగా అధునాతన యంత్రాలు, నూతన సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. కార్మిక సంఘాల నాయకుల సూచనలపై అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సౌత్ సెంట్రల్ జోన్ డిఎంఎస్ (ఎలక్ట్రికల్) రాజ్ కుమార్, డివైడిఎంఎస్ (ఎలక్ట్రికల్) రాజీవ్ ఓం ప్రకాష్ శర్మ, డివైడిఎంఎస్ (మెకానికల్) దిలీప్ కుమార్, డివైడిఎంఎస్ (మైనింగ్) ప్రేమ్ కుమార్, డిడిఎంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మెకానికల్) అనికేత్ సింగ్, ఏరియా జిఎం జి దేవేందర్, బెల్లంపల్లి ఏరియా జిఎం విజయభాస్కర్ రెడ్డి, బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం రఘుకుమార్,జిఎం రెస్క్యూ శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్,ఎస్కే గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, సిఎంఓఏఐ అధికారులు,ప్రాజెక్ట్ అధికారులు, మందమర్రి,బెల్లంపల్లి ఏరియాల యూనియన్ నాయకులు, గనుల మేనేజర్లు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఆలూర్ లో బిజెపి విస్తృత స్థాయి సమావేశం

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కలిసికట్టుగా పనిచేయాలని**

**ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త,- మాక్లూర్.

ఆలూర్ కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ శాసన సభ్యులు శ్రీ పైడి రాకేష్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రతీ కార్యకర్త తన వ్యక్తిగత అభిప్రా యాలను పక్కనపెట్టి,పార్టీ అభ్యర్థి ఎవరు అయినా కలిసికట్టుగా పని చేస్తేనే విజయం సాధ్య మవుతుంది అని,పార్టీ గెలుపే మా అందరి లక్ష్యంగా ఉండాలని,మండల స్థాయి నుండి బూత్ స్థాయి వరకు అందరూ నిష్టతో పనిచేయాలని సూచించారు.పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని,పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుర శ్రీకాంత్, మరంపల్లి గంగాధర్, నూతల శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరు గంగాధర్, గిరీష్,డాక్టర్ అరుణ్,హర్ష హరీష్,రామ్ రెడ్డి మోతే శ్రావన్య,డిష్ పోశెట్టి పాల్గొన్నారు.

# విద్యార్థుల స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



విద్యార్థుల స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చేయాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాదవ్ ప్రవీణ్ నాయక్ శుక్రవారం సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కు వినతిపత్రం అందజేశారు. జిలాలోని ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రభుత్వ నుండి స్కాలర్ షిప్ రాకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కళాశాల యాజమాన్యాలు పాసైన విద్యార్థులకు టి.సి,మార్కుల మెమోలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. కావున విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకోని స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయలని కోరారు. కళాశాలలో అడ్మిషన్ సమయంలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కాలేజి యాజమన్యం స్కాలర్ షిప్ ఫీ రియంబర్స్మెంట్ లో పూర్తి చదువు ఉచితం అంటూ నమ్మబలుకు తున్నారని అన్నారు. ప్రభుత్వం స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయక పోవడం తో పూర్తి ఫీజు చెల్లించాలని వత్తిడి తీసుకు వస్తున్నారని అన్నారు. తక్షణమే స్కాలర్ షిప్ విడుదల అయ్యేల చర్యలు తీసుకోవలని సబ్ కలెక్టర్ ను కోరారు. వినతి పత్రం అందజేసిన వారి లో గిరిజన విద్యార్థి సంఘము ప్రధాన కొర్ర బంతి నాయక్, గిరిజన విద్యార్థి సంఘము ఉపాధ్యక్షుడు బర్మవత్ నరేష్ నాయక్,గిరిజన విద్యార్థి సంఘము కోశాదికారి నేనావత్ పవన్ నాయక్ ,దేవోషోత్ మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 28న మినీ జాబ్ మేళా

**జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని టాస్క్ శిక్షణ కేంద్రంలో జూలై 28న మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థలో పని చేసేందుకు 40 ఫార్మాసిస్టు (స్త్రీ,పురుషులు),20 ట్రైనీ ఫార్మాసిస్టు (పురుషులు),30 ఫార్మసీ అసిస్టెంట్ (పురుషులు),10 రిటైల్ ట్రైనీ అసోసియేట్స్ (పురుషులు) పోస్టులు ఖాళీలు ఉన్నాయని,పోస్టులకు ఎస్ఎస్సి,ఇంటర్, డిబి, ఎం-ఫార్మసీ డిగ్రీ అర్హత కలిగి 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8247656356, 7702284181,9963452486, 9110368501 నెంబర్లలో సంప్రదించ వచ్చునన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ముస్లింల కోసమే బిసి రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)..

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఓడిపోవడం ఖాయమని ఆయన తెలిపారు. వంద మంది రాహుల్ గాంధీలు, వెయ్యి మంది రేవంత్ రెడ్డిలు వచ్చినా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తిరిగి గెలుపొందదని ఆయన అన్నారు. ఢిల్లీ సహా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు గుండు సున్నా సీట్లు దక్కాయని ఆయన తెలిపారు. బిసిల గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలుత తన పదవికి రాజీనామా చేసి బిసి నేతకు అప్పగించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. వేల కోట్లకు పడగలెత్తిన ఒవైసీ లాంటి వ్యక్తులతో మధ్యతరగతి, బిసిలకు మేలు జరగదని ఆయన తెలిపారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం పెంచిన రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తున్నదని ఆయన తెలిపారు.

# పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

**సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలకు పిలుపునివ్వండి**

**గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీకి సిఐటియు సూచన**




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పోరాటాతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని,కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటియుసి ఐక్య పోరాటాలకు పిలుపునివ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ సూచించారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటియుసి ఇప్పటివరకు డైరెక్టర్ (పా)వద్ద రెండుసార్లు, సింగరేణి సిఎండి వద్ద ఒకసారి స్ట్రక్చరల్ సమావేశాలు జరిగిన,ఇప్పటికీ సొంతింటి కల, అలవెన్సుపై ఆదాయపన్ను మాఫీ, క్యాడర్ స్కీముల మార్పు, మారుపేర్ల సవరణ వంటి దీర్ఘకాలిక అంశాలపై యాజమాన్యంతో మాట్లాడమని, కమిటీలు వేయడానికి ఒప్పుకుందని, ఇప్పటికి చెప్పుకుంటున్న, ఒక్క దానిపై సైతం ఒత్తిడి తెచ్చి కమిటీలు ఏర్పాటు చేసి, సమస్యలు పరిష్కరించడంలో ఏఐటియుసి విఫలమయ్యారని అంటుంటే, ఏమి చెప్పలేక ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఏఐటియుసి విమర్శించడం మానుకోవాలని సూచించారు. ఒకవేళ ఏఐటియుసి ఒత్తిడి తెచ్చిన, యాజమాన్యం కమిటీలు వేయడానికి ఒప్పుకోకపోతే, కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే ఆశయం ఉంటే, గుర్తింపు కార్మిక సంఘంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని, ఐక్య పోరాటాలకు ఏఐటీయూసీ పిలుపునివ్వలని సూచించారు. ఎన్నికల్లో గెలిచి ఒకటిన్నర సంవత్సరం అయినప్పటికీ మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలు పరిష్కరించడంలో యూనియన్ గా కార్మికుల్లో విఫలమవుతున్నారని, ఇప్పటికైనా పలు దీర్ఘకాలిక సమస్యలపై అన్ని సంఘాలను కలుపుకొని, పోరాటాలకు పిలుపునిస్తే సిఐటియు గా తప్పకుండా మద్దతిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బుద్దే సురేష్, ధనిశెట్టి సురేష్, విద్యాసాగర్, ప్రశాంత్, నాగరాజు లు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని సండ్రోన్ పల్లి గ్రామంలో శుక్రవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యుత్ శాఖ ఏఈ బి ప్రభాకర్ మాట్లాడుతూ, రైతులకు విద్యుత్ మీటర్లకు కెపాసిటీ బిగించుకోవడం, వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలి

**పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని వ్యాపార వాణిజ్య సముదాయాల నిర్వహణదారులందరూ వెంటనే తమ షాపులకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ లను జూలై 31 లోగా తీసుకోవాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు శుక్రవారం ప్రకటనలో సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో ట్రేడ్ లైసెన్స్ లేని వారు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాడానికి సదవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ట్రేడ్ లైసెన్సులు తీసుకొని షాపులను ఆగస్టు 1 నుండి తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

# టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం

**జిల్లా కలెక్టర్ వ్యాఖ్యలను ఖండించిన యూనియన్ నేతలు**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో శుక్రవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే) (ఐజేయు) జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ మెజార్టీ సభ్యుల ప్రతిపాదన మేరకు పలు నిర్ణయాలపై ఏకాభిప్రాయం కుదిరింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఇకనుండి యూనియన్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని జిల్లా కమిటీకి ముందుగానే సమాచారం ఇవ్వడం జరుగుతుందని, ఆ తర్వాతనే మిగిలిన సభ్యత్వం నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ పాత్రికేయులందరినీ ఉద్దేశించి వాఖ్యలు చేస్తూ వాస్తవాలకు విరుద్ధంగా వార్తా కథనాలు అందిస్తున్నారని, అదేవిధంగా కొంతమంది డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు చేస్తూ ప్రకటన విడుదల చేశారని, దీని టియుడబ్ల్యూజే యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ను యూనియన్ కార్యవర్గ బృందం, వివిధ పత్రికలు, మీడియా జిల్లా ప్రతినిధుల బృందం నేరుగా కలెక్టర్ ను కలవడానికి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కొంతమంది యూనియన్ ను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని యూనియన్ వివిధ మండలాల్లో ఉన్న ప్రతినిధుల బృందం తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. యూనియన్ ను కానీ అదే విధంగా యూనియన్ నాయకత్వాన్ని కానీ ఎవరైనా సోషల్ మీడియాలో విమర్శలు చేస్తే ఉమ్మడిగా ఎదుర్కోవాలని, ఎవరైనా విమర్శలు చేస్తే వారికి వెంటనే సరైన సమాధానం ఇవ్వాలని సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. చాలామంది అనర్హులు పత్రికలకు పనిచేస్తున్నామని, యూట్యూబ్ ఛానల్ లో పనిచేస్తున్నామని కొంతమంది వారి వారి వివిధ వాహనాలపై ప్రెస్ స్టిక్కర్ లు అంటించుకొని, అసలైన పాత్రికేయులకు అవమానాలు తీసుకు వస్తున్నారన్నారు. ఈ విషయాన్ని రామగుండం సిపి, మంచిర్యాల డిసిపి ల దృష్టికి తీసుకువెళ్లి, అసలైన మీడియా ప్రతినిధులకు పోలీస్ ప్రెస్ స్టిక్కర్లు అందజేసే విధంగా చొరవ తీసుకుంటామని తెలిపారు. అనంతరం పట్టణ ప్రెస్ క్లబ్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు దేగ సత్యం, ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి లు మాట్లాడుతూ, గతంలో పట్టణానికి చెందిన పాత్రికేయుడు బొడ్డు రవి వాల్మీకి మృతిచెందితే, అతని కుటుంబానికి 5 లక్షల రూపాయల పరిహారంతో పాటు అతని భార్యకు మూడు వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయించిన ఘనత యూనియన్ కు దక్కుతుందని గుర్తు చేశారు. వివిధ మండలాల్లో ఏర్పడిన పాత్రికేయుల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, వాటిని తక్షణమే పరిష్కారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. అడ్రస్ లేని కొంతమంది యూనియన్ పై అసత్య ప్రచారాలు చేస్తూ, కాలం వెళ్లబుచ్చుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు దేగ సత్యం, ప్రధాన కార్యదర్శి పింగళి సంపత్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రకాష్ రెడ్డి, కోశాధికారి వంశీ, ఉపాధ్యక్షులు సురేష్ చౌదరి, మద్దెల సంజీవ్, టి రవిరాజా, చిలివేరి నర్సయ్య, కొండు శ్రీనివాస్, బిరుదుల దేవరాజ్, కలువల శ్రీనివాస్, పట్టణంలోని పాత్రికేయులు పాల్గొన్నారు.

# "ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెండింగ్ లో ఉన్న మెస్ బకాయిలు, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఇందూరు జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూరు జిల్లా కన్వీనర్ బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ. 8300 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా చదువుకొనే పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన డిగ్రీ, పీజీ విద్యార్థులు, స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేకపోవడం నిజంగా బాధాకరం అన్నారు. పేరుకేమో ప్రభుత్వ కళాశాల కానీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, మెస్ బకాయిలు రాక వాళ్ల చేతుల్లో నుంచి డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ అనేది ప్రభుత్వ బిక్ష కాదని, విద్యార్థుల హక్కు అని అన్నారు. రాష్ట్రంలోని వేలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు స్కాలర్షిప్ లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుమారుగా 5 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. స్కాలర్షిప్ అందని కారణంగా విద్యార్థులు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్లు (టీసీ లు), మెమోలు తీసుకోలేక, వారి పై చదువులకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని వారు తెలియజేశారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చదువుతున్న విద్యార్థుల వద్ద కొన్ని కార్పొరేట్ కళాశాలలు అక్రమంగా ఫీజులు వసూలు



చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను, మెస్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంటేశ్వర జోనల్ ఇంచార్జ్ దుర్గా దాస్, మహేష్, ప్రణీత్, సిద్దు, ప్రేమ్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (26-07-2025)_times of varha main (13-2).qxd 7/26/2025 6:52 AM Page 5



# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం పథకాల ఫలాలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తెలిపారు. శుక్రవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల జ్యోతి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు, మండల తహశీల్దార్ రాజ్ మనోహర్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వాటితో పాటు కార్డులో సభ్యుల చేర్పుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని, మీ - సేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు 2 విడతలలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పాత రేషన్ కార్డులలో పేర్లు కలిగి ఉండి, వివాహం అనంతరం నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా ముందు తమ పాత రేషన్ కార్డులో వివరాలు తొలగించుకోవాలని, వివరాల తొలగింపు అనంతరం నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను ఆర్ఐ, తహశీల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ స్థాయిలలో పరిశీలించి, మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 18 వేల వరకు రేషన్ కార్డుల దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జన్నారం మండలంలో 1847 నూతన రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, 722 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్పించడం జరిగిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అందని అర్హులైన లబ్ధిదారులు పూర్తి వివరాలతో ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవచ్చునని, ఒక రేషన్ కార్డు నుండి ఒక విద్యుత్ కనెక్షన్ కు మాత్రమే పథకం వర్తిస్తుందని సూచించారు. 500 రూపాయలకు రాయితీ సిలిండర్ పథకంలో ఆధార్ కు అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 3 వేల నుండి 3500 మంది విద్యార్థులు పాఠశాలలలో చేరుతుండగా, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారన్నారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ, విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళలను సమన్వయం చేసుకుంటూ, పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఈసారి 10వ తరగతిలో 97 శాతం ఫలితాలు వచ్చాయని, ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకంలో ఆడపిల్లలకు నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా మండలంలో 65 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అంతకుముందు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారితో కలిసి సందర్శించి, వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ స్థలాలను ఇష్టారాజ్యంగా వేలం వేస్తామంటే ఊరుకోం..

**జనసేన నాయకులు ప్రేమ్ కుమార్...**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కెపిహెచ్ బి కాలనీ ఐదవ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ నందు కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతు పేద ప్రజల సౌలభ్యం తో దేవాలయాలకు, పాఠశాల కొరకు ,ఆట స్థలాల కొరకు , 10% స్థలాన్ని కేటాయిస్తూ ఆనాడు ప్రభుత్వం హౌసింగ్ బోర్డ్ ద్వారా ఎకరాలలో ల్యాండ్ పులింగ్ చేసి ఈడబ్ల్యూఎస్, ఎల్ఐజి, ఏంఐజి, హెచ్ఐజి, రూపేనా వివిధ కేటగిరీల ఇల్లు కట్టించి ప్రజలకు అనుకూలమైన ధరలకు ఇన్స్టాల్మెంట్ లో అలాట్మెంట్ చేశారు , ప్రస్తుతం హౌసింగ్ బోర్డ్ అధికారులు స్థలాలను ప్రవేట్ వ్యక్తులకు వేలం ద్వారా కమర్షియల్ చేసి అమ్ముకొని డబ్బులు దండుకోవాలని చూస్తున్నారు ఇది దారుణం , హౌసింగ్ బోర్డ్ లో మిగిలిన ఎకరాల స్థలాలను పాత పద్ధతిలో వివిధ కేటగిరీలలో అన్ని సౌకర్యములతో ఇల్లు కట్టించి అనుకూలమైన ధరలతొ ప్రజలకు అలాట్మెంట్ చేయవలసిందిగా జనసేన తరపున హౌసింగ్ బోర్డ్ అధికారులను కోరుతున్నాం అన్నారు . ఇప్పటివరకు వేలం ద్వారా వచ్చిన ధనమును కొంత శాతం హౌసింగ్ బోర్డ్ కాలనీ డెవలప్మెంట్ కొరకు వాడాలని, ఏసియాలోనే అతిపెద్ద హౌసింగ్ బోర్డ్ లో పిల్లలు క్రికెట్ ఆడుకోవడానికి ఆటస్థలం లేదని , కైతలాపూర్ గ్రౌండ్ ని పిల్లల ఆడుకోవడానికి అన్ని సౌకర్యాలతో కేటాయించాలని కోరుతూ,పేద ప్రజల శుభకార్యాలకై కేటాయించిన ఫంక్షన్ హాల్ వేలం వేయడానికి హౌసింగ్ బోర్డ్ అధికారుల ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది.ఇది చాలా దారుణం,జరిగితే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్ ,వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్ ,అంజి , సుంకర సాయి, బండిరెడ్డి క్రాంతి , పులగం సుబ్బు పాల్గొన్నారు..

# సమస్యల పరిష్కారించకుంటే ఆందోళనలు

**ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి యాజమానం కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కార్మికులందరినీ ఏకం చేసి ఆందోళనలు నిర్వహిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రధానంగా కార్మికులకు సొంతింటికి పథకంపై కమిటీ వేసి, విధి విధానాలు ప్రకటిస్తామని, గత కార్పొరేట్ సి అండ్ ఎండి స్ట్రక్చరల్ కమిటీలో యాజమాన్యం చెప్పినా, ఇప్పటివరకు దానిపై అతి గతి లేదని ఆరోపించారు. అదేవిధంగా కార్మికులు రక్తాన్ని చెమట గా మార్చి బొగ్గు ఉత్పత్తి సాధించి దేశానికి వెలుగులు అందిస్తున్న కార్మికుల వేతనాల నుండి ఐటీ రూపంలో సంవత్సరానికి నాలుగు నెలల జీతం ఐటి రూపంలో ప్రభుత్వాలు శ్రమను దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. కనీసం అధికారులు చెల్లించే విధంగా పెర్క్స్ అలవెన్స్ ల పైన ఐటి తిరిగి చెల్లించాలని ఎన్నిసార్లు ధర్నాలు, వినతిపత్రాలు అందజేసిన యాజమాన్యానికి చీమ కుట్టినట్టు లేదని విమర్శించారు. అదేవిధంగా సింగరేణిలో అనేక పెండింగ్ సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి, తక్షణమే 35 శాతం లాభాల వాటాను కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ కార్మికులు ఏరియా ఆసుపత్రిలో చికిత్స కోసం చార్జీలు వసూలు చేయరాదని, రిటైర్మెంట్ బెనిఫిట్ సెటిల్ చేసి, త్వరగా ఇవ్వాలన్నారు. హైయర్ రిఫరల్ పేరు మీద కార్మికులను ఆర్థికంగా నష్టపరుస్తున్నటువంటి చర్యలను ఆపి, కార్మికులకు వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని, నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా క్యాంటీన్లో కార్మికులకు నాణ్యమైన టిఫిన్, భోజన సౌకర్యం కల్పించాలని, బాయిల్డ్ ఎగ్, బ్రెడ్ కార్మికులకు అందించాలన్నారు. ఏరియా స్టోర్స్, వర్క్ షాప్ నందు క్లర్క్ పోస్టులను భర్తీ చేయాలని, కార్మికులకు నాణ్యమైన పనిముట్లు, నాణ్యమైన హ్యాండ్ గ్లౌజ్ లు, బాటా సంస్థ బూట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు తథ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, స్ట్రక్చరల్ కమిటీ సభ్యుడు సివి రమణ, ఏరియా నాయకులు టేకుమట్ల తిరుపతి, ఎగ్గేటి రాజేశ్వరరావు, సుదర్శన్ రెడ్డి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కల వెంకటేశ్వర్లు, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్ కుమార్, ప్రభాకర్ శర్మ, యాదవ్, కే ఓదెలు, కలువల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# కుంగుతున్న రహదారికి తాత్కాలిక మరమ్మతులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీపతి నగర్ నుండి రైల్వే స్టేషన్ వెళ్లే మార్గంలో కాలువలో నీరు ప్రవాహం అధికంగా ఉండటంతో కాలువ పక్కన ఉన్న మెటల్ రోడ్డు కుంగి పోతుంది. గమనించిన స్థానికులు వెంటనే మున్సిపల్ అధికారులకు తెలియజేయడంతో పట్టణ మున్సిపల్ కమిషన్ తుంగపిండి రాజలింగు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి లు స్పందించి, పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఇసుక బస్తాలతో మెటల్ రోడ్డు కుంగిపోకుండా తాత్కాలిక మరమ్మతులు నిర్వహించారు.

# సిబ్బంది సమయపాలన పాటిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలి

**జిల్లా పశు వైద్య, పశు సంవర్ధశాఖ అధికారి డాక్టర్ శంకర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా పశు వైద్య, పశు సంవర్ధశాఖ సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ, రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధశాఖ అధికారి డాక్టర్ ఈ శంకర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి, వేమనపల్లి మండలాలలో గల పశు వైద్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, కేంద్రాలలోని సౌకర్యాలు, రికార్డులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలో పశువులకు సంక్రమించే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, మేలు రకమైన యాజమాన్య పద్ధతులు పాటించాలని, అదే విధంగా పశువులు అనారోగ్యానికి గురైనప్పుడు సంబంధిత మండల పశు వైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు.

# ఫతేనగర్ ,కేపిహెచ్ బి డివిజన్‌లలో పర్యటించిన ఎమ్మెల్యే కృష్ణా రావు, అధికారులు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి కేపీహెచ్ బి, ఫతేనగర్ డివిజన్ లలో పర్యటించారు...ముఖ్యంగా ప్రజలు ట్రాఫిక్ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కూకట్పల్లి లో ఇప్పటికే గత పదేళ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఫ్లై ఓవర్లు..అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంలు చేపట్టామని అయినా కూడా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో కొత్త ఫ్లై ఓవర్లు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేయడానికి ... ఇందులో భాగంగా వసంత నగర్ కాలనీ నుంచి గోకుల్ ఫ్లాట్స్ మీదుగా హై టెన్షన్ రోడ్డులో రైలు ఓవర్ బ్రిడ్జ నిర్మాణం... కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలము క్రీడా ప్రాంగణంగా మార్చుటకు పరిశీలన అలాగే జేఎన్టీయూ సర్కిల్ అభివృద్ధికి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్కై వే ఏర్పాటు చేయడం కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.. అదేవిధంగా మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఫ్లైఓవర్ బ్రిడ్జ్, అండర్ పాస్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టే విధంగా నిర్ణయించారు .. అనంతరం ఫతేనగర్ వెంకటేశ్వర నగర్ లో పాత నడక బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానికి నూతనంగా నిర్మాణం చేసేటట్లు చూడాలని సూచించారు... ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు. పండాల సతీష్ గౌడ్..ఏస్సీ చిన్నారెడ్డి, ఈఈ రమేష్,డిఈ శంకర్,ఏఈ రంజిత్.. తదితరులు పాల్గొన్నారు..

# గిరిజనుల పొలాల్లో పత్తి పంట ధ్వంసం

**ఫారెస్ట్ అధికారుల తీరుపై**

**గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ ఆగ్రహం**



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

కామారెడ్డి జిల్లా లోని పెద్దకొడప్గల్ మండలం, కాటేపల్లి తండా, సోంపేట శివారులో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల్లో ఫారెస్ట్ అధికారులు జేసీబీలతో కందకాలు తవ్వి పత్తి పంటను ధ్వంసం చేయడంపై గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత హేయమైన చర్య అని ఆయన ఖండించారు.గత 20-30 సంవత్సరాలుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములలో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా పంట నష్టం చేయడం అటవీక చర్య కాకపోతే ఇంకేమీ ఉంటుందని ప్రకాష్ నాయక్ ప్రశ్నించారు. చేతికొచ్చిన పంటను నష్టం చేసిన అటవీ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.2005 చట్టం ప్రకారం హక్కు పత్రాలు: తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి, 2005 చట్టం ప్రకారం గిరిజనులు సాగు చేస్తున్న భూములను సర్వే చేసి వారికి హక్కు పత్రాలు ఇవ్వాలి.పంట నష్టం చేసిన అటవీ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.నష్టపోయిన గిరిజనులకు ఎకరానికి రూ. 50,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలి.ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే, కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజనులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ప్రకాష్ నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి డి అంజయ్య లతో కలిసి సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (ఏపిఎం) లకు కౌన్సిలింగ్ నిర్వహించి, బదిలీ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, సెర్ప్ సిఈఓ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో సెర్ప్ ఏపిఎంలుగా ఎక్కువ కాలం ఒకే ప్రాంతంలో పని చేస్తున్న వారిని బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏపిఎంలుగా పని చేస్తున్న 20 మందికి వారి సీనియారిటీ ప్రకారం ఓపెన్ కౌన్సిలింగ్ నిర్వహించి, బదిలీ చేయడం జరిగిందన్నారు. అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
26-07-2025
6

# టర్మినేట్ అయినా జెంఈటిల పునర్నియామకం

**గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ,**
**సింగరేణి యాజమాన్యాల అంగీకారం**
**డివైసిఎల్సి సమక్షంలో కుదిరిన ఒప్పందం**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణిలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) చేరి, వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్ విద్యానగర్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)కి, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. గతంలో ఈ జేఎంఈటీ లు విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది. కాగా వీరి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి, తిరిగి ఉద్యోగాలు కల్పించాలని సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) 2024 సంవత్సరం నవంబర్ లో జరిగిన డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలోనూ, ఆ తర్వాత ఈ ఏడాది మార్చిలో సిఎండి స్థాయిలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలోనూ అజెండా అంశంగా చేర్చి చర్చించడం జరిగింది. దీనిపై గత జూన్ 27న డైరెక్టర్ (పా) స్థాయిలో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో చర్చించి, ఒక ద్వైపాక్షిక అంగీకారానికి వచ్చి, అనంతరం యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోమారు చర్చల అనంతరం త్రైపాక్షిక ఒప్పందానికి అంగీకరించారు. ఒప్పందంలో ముఖ్యంగా టర్మినేట్ అయి పునర్ నియామకం పొందుతున్న 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలకు ఇది తాజా నియామకంగా గుర్తించడం జరుగుతుంది. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి, తమ సర్వీసు విషయాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్, ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు మొదలైనవి సమర్పించవలసి ఉంటుంది. అనంతరం ఆ కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు. తిరిగి ఉద్యోగంలో చేరిన మొదటి సంవత్సరంలో తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాలని ఉంటుంది. ఈ ఒప్పందం కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) డి.శ్రీనివాసులు, సింగరేణి సంస్థ తరపున డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, జిఎం సిపిపి ఏ మనోహర్, జిఎం పర్సనల్ కవితా నాయుడు, హెచ్ ఓడి (ఎంఎస్) రవి బొజ్జా, గుర్తింపు కార్మిక సంఘం తరపున యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, నాయకులు కే వీరభద్రయ్య, ఎం సమ్మయ్య, మద్ది ఎల్లయ్య, వైవి రావు లు పాల్గొన్నారు .

## మౌలిక వసతులు లేని పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి




టైమ్స్ ఆఫ్ వార్త -భిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవిపి ఆధ్వర్యంలో బిక్కనూరు మండల విద్యా అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిక్కనూర్ మండల అధ్యక్షులు భరత్ రాజ్ ,మాట్లాడుతూ బిక్కనూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో సమయానికి పాఠాలు చెప్పలేకపోతున్నారు. అని అలాగే కొన్ని పాఠశాలల్లో అర్హత కలిగిన టీచర్స్ లేకుండా నడుస్తున్నాయి అని మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు సరైన సమయానికి విద్య బోధన అనేది అందకుండా ఇబ్బందులకు గురి అవుతు వారి ఉద్యభ్యాసం జరుగుతుంది .విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఏదేమైనా విద్యార్థులకు సరైన విద్య అందించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కు టీజీవీపీ బిక్కనూరు శాఖ కోరడం జరుగింది .సరైన నిబంధనలు పాటించని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల భిక్కనూర్ఎంఈఓ. కార్యాలయాన్ని ముట్టడించే వరకు ఊరుకోమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, భాను ,తదితరులు పాల్గొన్నారు.

## 27న మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఈనెల 27 నఆదివారం రోజున మాలల ఆత్మీయ సమ్మేళనం బాన్సువాడ పట్టణంలో గల మీనా గార్డెన్ నందు మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ అన్నారు. మాలల రిజర్వేషన్ల కోసం, మాలల హక్కుల కోసం పోరాటం చేస్తుందని అందుకని మాలలందరు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమంను విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా రెంజర్ల రాజేష్, దిగంబర్ కాంబ్లె, లింగ స్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉస్మానియా యూనివర్సిటీ తదితరులు వస్తున్నందున మాల లందరు ఉదయం 10 గంటలకు మీనా గార్డెన్ కు చేరుకొని కార్యక్రమంను విజయవంతం చేయాలనీ అన్నారు.

## స్వచ్ఛమైన నీటి ప్లాంట్ ప్రారంభం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను సహకార సంఘం అధ్యక్షుడు దివిటి శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యానికి స్వచ్ఛమైన తాగునీరు అవసరమని, ముందే వర్షాకాలం, దీనివల్ల కలుషితమైన నీటిని తాగి డయేరియా వ్యాధుల బారిన ప్రజలు పడకుండా ముందు జాగ్రత్తగా ఉండేందుకు ప్రారంభించామన్నారు .ఈ కార్యక్రమంలో దుర్కి గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.



## మూసాపేట్ సర్కిల్ నూతన డిప్యూటీ కమీషనర్‌గా సేవ ఇస్లావత్..

**శుభాకాంక్షలు తెలిపిన బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..**




టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి జోన్ లోని మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ గా సేవ.ఇస్లావత్ ఇటీవల పదవి బాధ్యతలు చెప్పటిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ,డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, ప్రవీణ్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ అధ్యక్షులు సప్పిడి బాస్కర్ , ఫణీంద్ర , సుంకన్న, తదితరులు పాల్గొన్నారు..

## బాలానగర్‌లో గంజాయి విక్రయిస్తున్న ఆటో డ్రైవర్ అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



గంజాయి, ఇతర నిషేదిత పదార్థాలు సరఫరా, విక్రయాలు, వినియోగంపై సైబరాబాద్ పోలీస్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. గంజాయి విక్రయాలు చేస్తున్న వ్యక్తిని మేడ్చల్ ఎస్ఓటీ సిబ్బంది బాలానగర్ పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 100 గ్రాముల (22 ప్యాకెట్లు) గంజాయి, ఓ సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు .బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన సమాచారం మేరకు సనత్ నగర్ ఎస్ఆర్టి నివాసి కట్ట నరేష్(27), వృత్తిరీత్యా ఆటో డ్రైవర్, తేలికగా ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని కొంతకాలం క్రితం పకడ్బందీగా గంజాయి స్మగ్లింగ్ చేయడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలో, బాలానగర్ ప్రాంతంలోని వెల్ వేట్ బార్ వద్ద దానిని అమ్మటానికి ప్రయత్నిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి అరెస్ట్ చేశారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం నిందితున్ని బాలానగర్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

## ముంబాజీపేట్ తండాలో రేషన్ కార్డుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి /లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ముంబాజి పేట తాండ గ్రామ పంచాయతీలో శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రేషన్ కార్డుల స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సభావత్ రవీందర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు 96 మందికి నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాలను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోస్నా, బానోత్ సురేష్, మంజ దేవి సింగ్, దుర్గా దాస్, హరి సింగ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పేదల సొంతింటి కల నెరవేస్తున్న భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క పేద ప్రజల సొంత కల నెరవేరుతున్నారని చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వంగూరి రమేష్, మాజీ ఎంపీటీసీ ఒర్సు వీరభద్రం కొనియాడారు. శుక్రవారం మండల పరిధిలోని గాంధీనగర్ కాలనీ గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం ద్వారా పేదలకు 5 లక్షలతో ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయిస్తున్న భట్టి విక్రమార్క కు లబ్ధిదారులు రుణపడి ఉంటారన్నారు. నిరుపేదలకు అండగా భట్టి విక్రమార్క చేస్తున్న సేవలు మరువలేనివని తెలియజేశారు. మండలంలో నిరుపేదలకు ఐదు లక్షలతో గృహ నిర్మాణం చేసుకునేందుకు ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ధి చేకూరడం బట్టి విక్రమార్క పని తీరుకు నిదర్శనం అన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన విధివిధానాలతో ఇంటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు షేక్ మదర్ సాహెబ్, కూరపాటి రామ్మోహన్ రాజు, రిటైర్డ్ మేజర్ గునిగంటి వీరస్వామి, నేరేడ నాగరాజు, దోమకొండ శీను, బత్తుల నాగేశ్వరరావు, చల్లా నరసింహారావు, పెనుగొండ ప్రసాద్ లబ్ధిదారురాలు పెనుగొండ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## జి హెచ్‌ఎంసి పాలనను ఎమ్మెల్యే వ్యక్తిగత ఆదేశాలకు వాడకండి




**కార్పొరేటర్ రోజాదేవి ఆగ్రహం**
**జోనల్ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు...**

టైమ్స్ ఆఫ్ వార్త–కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లో జి హెచ్ ఎం సి అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఏర్పాటు చేయు స్థలం కార్పొరేటర్‌కు సమాచారం లేకుండా చూసి నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య.ఎం ఎల్ ఏ గారి ప్రోద్బలంతో పదవిలో లేని వ్యక్తుల సూచనల మేరకు అధికారులు పనిచేయడం అనేది ప్రజాప్రతినిధుల హక్కులకు విరుద్ధం.ఇదే తీరుతో సాగితే ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. 10 నెలల క్రితం మంజూరైన అనుపమ బ్యాక్ సైడ్ సిమెంట్ రోడ్ పనులను ఎమ్మెల్యే గారు అడ్డుకోవడం వలన వర్షం పడ్డప్పుడు రెండు ఫీట్లు నీళ్లు నిలవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు కావున వెంటనే రోడ్ పనులను ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేయాలని ,అలాగే వడ్డేపల్లి ఎన్క్లేవ్ దగ్గర నుండి మాధవరం నగర్ కాలనీకి కొత్తగా వేసిన కల్వర్టు,అ రోడ్ లో స్ట్రీట్ లైట్స్ అమర్చాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి జోనల్ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు...

## లంబడా హక్కుల పోరాట సమితి సదస్సుకు మంత్రి సీతక్కకు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త–గాంధారి



27నాడు గాంధారి మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో జరగనున్న లంబడా హక్కుల పోరాట సమితి సదస్సుకు హాజరు కావాలని మంత్రి సీతక్కను జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ సింగ్ రాథోడ్, తదితరులున్నారు.

## కూకట్ పల్లి ఆర్టీసీ డిపో ను ఆకస్మిక తనిఖీ చేసిన ఈడి. ఏం.రాజశేఖర్

**డిపో అభివృద్ధికి, జీరో యాక్సిడెంటల్ జోన్ గా ఉద్యోగులందరూ కృషి చేయాలి.. రాజశేఖర్**



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి ఆర్టీసీ డిపో ను ఆకస్మిక తనిఖీచేసిన హైదరాబాద్ ఈడి. ఏం. రాజశేఖర్ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని, శ్రావణమాసంలో ప్రయాణికుల రద్దీ ని దృష్టిలో ఉంచుకొని, ఛాలెంజ్ గా తీసుకొని ఈ మాసంలో డిపో అభివృద్ధికి ఉద్యోగులందరూ డ్యూటీలకు ఆబ్సెంట్ కాకుండా విధులు నిర్వర్తించాలని, జీరో ఆక్సిడెంటల్ జోన్ గా చూడాలని, డిపో అభివృద్ధికి కృషి చేయాలని ఉద్యోగులందరికీ సూచనలు చేశారు. అన్ని సెక్షన్లలో తనిఖీ నర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ డి హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఫోర్ మెన్ బాలరాజు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు

## బీర్కూర్ తాసిల్దార్‌గా సాయి భుజంగరావు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల తాసిల్దార్‌గా సాయి భుజంగరావు శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాసిల్దార్ ఉన్న లత డిప్యుటేషన్ పై ఎల్లారెడ్డి కి వెళ్ళగా, అక్కడ ఉన్న తాసిల్దార్ బీర్కూర్ కు వచ్చారు. ఈ సందర్భంగా సాయి భుజంగరావుని సిబ్బంది ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మార్పుతో మండల ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 26-07-2025


# అధికారులు బిఆర్ఎస్ ఫ్లెక్సీలు తొలగించడం సరికాదు

### మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం

టైమ్స్ ఆఫ్ వార్త - గట్టుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



మండల అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలు ఎన్నికల కోడ్ నిబంధనలు లేకున్నా సిబ్బందిని పంపి తొలగించడం సరికాదని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. గట్టుప్పల మండల కేంద్రం లో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా పనిచేస్తున్నారని. అన్నారు . కాంగ్రెస్ నాయకులు ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో విద్వేషాలు రెచ్చగొట్టడం మంచి సంప్రదాయం కాదన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నేతలు మరుసటి రోజే ఊరంతా ఆ పార్టీ నేతలకు సంబంధించిన ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి రాక్షసానందం పొందుతున్నారు అని విమర్శించారు. గట్టుప్పల పద్మశాలి వైకుంఠధామం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మాజీ ప్రజా ప్రతినిధిగా ఆహ్వానిస్తేనే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నానని కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు రెచ్చగొట్టి అధికారుల తో శిలాఫలకాన్నీ తీపియ్యడం విద్వేష రాజకీయాలకు తావు తీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు అభివృద్ధి కొరకు పాటుపడాలని అన్నారు. ఫ్లెక్సీల తొలగింపు అన్ని మండలాల్లో అధికారులు ఇదే తీరు ప్రదర్శించాలని అన్నారు. ప్రెస్ మీట్ లో మాజీ చండూరు వైస్ ఎంపిపి అవ్వారి శ్రీనివాస్, తేరట్ పల్లి మాజీ ఎంపీటీసీ గోరేగే సత్తయ్య, బండారు చంద్రయ్య, చిలుకూరి అంజయ్య,పున్న కిశోర్,కర్నాటి వెంకటేశం,నేలంటి వెంకటేశం,నారని జగన్,బావండ్ల శ్రీనివాస్,కర్నాటి అబ్బయ్య, చెరుపల్లి నాగేష్, పున్న ఆనంద్, దుబ్బాక మల్లేశం, గుర్రం యాదయ్య,తిగుళ్ల ఈశ్వరప్ప, చిలివేరు అయోధ్య,పాల్గొన్నారు

# 28న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం జయప్రదం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ. డివిజన్ .ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లోరాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల సారంగా ఈనెల 28న కలెక్టరేట్ముట్టడి మాదిగ మాదిగ ఉపకులాలుకలిసి రావాలని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయలి ఎమ్మార్పీఎస్కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుశేగాం భూమయ్య విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి (1) అంబేద్కర్ అభయ హస్తం ద్వారా అర్హులైన ప్రతిదళిత కుటుంబానికి రూ.12.00.000 ఇవ్వాలి.(2)అసైన్మెంట్ భూములను సర్వహక్కులు కల్పించి పట్టాలుగా మార్చి ఇవ్వాలి.(3) పేద నిరుపేదలకు భూమిలేని వారికి ప్రభుత్వం గుర్తించి వారికి భూమి ఇవ్వాలి (4) దప్పుకు, చెప్పుకు పెన్షన్ వృత్తి దారులకు నెలకు రూ4000.పింఛను ఇవ్వాలి(5)పింఛన్దారులకు 4000 నుండి 6000 వరకు పెంచి ఇవ్వాలి. (6) గతంలో ఎస్సీ.ఎస్టికార్పొరేషన్ఇండస్ట్రియల్ తీసుకున్న దళితులకు సబ్సిడీ వెంటనే విడుదల చేయాలి.(7) తెలంగాణరాష్ట్రంప్రభుత్వంప్రవేశపెట్టిన ఇంద్రమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులకు ఎస్సీ ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి వారు నిర్ణయించిన రూ.5.00.000 లు కాకుండా రూ.10.00.000. పెంచి ఇవ్వాలి (8) రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఎస్సీ సబ్ ప్లాన్నిధులుకేటాయించి దళితులను అభివృద్ధి చేయాలి (9) ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి దళితులను అభివృద్ధి చేయాలి. (10) ఎస్సీ డెవలప్మెంట్ శాఖ రూ.10.వేలకోట్లరూపాయలు బడ్జెట్కేటాయించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు సంక్షేమ పథకాలు అందించాలి. (11) కార్పొరేట్ ప్రవేట్ విద్యా సంస్థలు చదివే ఎస్సీ ఎస్టీలకు 25% రిజర్వేషన్ విద్యా హక్కు చట్టం ద్వారా అమలు చేయాలి.ఈడిమాండ్స్నెరవేర్చేంతవరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంటది అని తెలిపారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సింగం కాశీరం మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ మాదిగ , సుభాష్ మాదిగ, సాయిలు మాదిగ, శ్రీకాంత్మాదిగ, ఎమ్మార్పీ ఎస్నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# నల్లజెరు జ్యోతికి న్యాయం చేయాలి..

### దళిత సంఘాల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ గ్రామానికి చెందిన నల్లజెరు జ్యోతి అనే మైనర్ అమ్మాయిని అదే గ్రామానికి చెందిన నర్ర సాయిలు అనే బి సి కులానికి చెందిన వ్యక్తి ప్రేమ పేరుతో పెళ్లి చేసుకొని ఒక్క బాబు ని కాని ఇప్పుడు వాళ్ళను రోడ్డుపై పడేసాడు... న్యాయానికి వెళితే నాతో ఏమి కాదు అని నెట్టివేయడం సరైన విధానం కాదు.. జ్యోతికి న్యాయం జరిగేవరకు ఊరుకునేది లేదని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో శుక్రవారం నాడు డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు సంఘం బాన్స్వాడ డివిజన్ అధ్యక్షులు మల్లూరి సాయిలు మాట్లాడుతూ జ్యోతి కి న్యాయం జరిగే వరకు మా దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు సైతం చేయడానికి వెనుకాడబోమని, అందుకని నర్ర సాయిలు తక్షణమే అమ్మాయికి న్యాయం చేయాలని, లేని పక్షంలో ఎంత వరకైనా మా పోరా టాలు ఆపబోమని ఈ సందర్భంగా నర్ర సాయిలును హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రుశేగాం భూమన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కిష్టాపురం సురేష్, అంబేద్కర్ సంఘం బాన్స్వాడ పట్టణ అధ్యక్షులు నక్క విజయ్, మాల సంఘం అధ్యక్షులు గున్న సాయిలు, జ్యోతి వారి కుటుంబ సభ్యులు శివ కుమార్, బాలయ్య, గంగామణి లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలో కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మత్కేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలో పాల్గొన్న ముఖ్య నాయకులు అంబటి వెంకటేశ్వరరావు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బందెల నాగార్జున్ .ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచం కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు ,నర్సంశెట్టి శ్రీనివాసరావు ,గోద వెంకన్న,బోల్లికొండ వెంకట్ నారాయణ, వలమల వెంకట్రామయ్య, భీమాల వెంకటేశ ,సంపంగుల పరిశుద్ధ రావు,వల్లమల అప్పారావు ,సంకెళ్ల పాపారావు,గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# అందుబాటులో కావలసినంత యూరియా

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో యూరియా నిల్వలను పరిశీలించడం జరిగింది. ఈ క్రమంలో భాగంగా చింతకాని మండలంలోని చింతకాని, నాగులవంచ సొసైటీలో యూరియా కావలసినంత అందుబాటులో ఉందని రైతులందరూ కూడా తగిన సమయంలో వచ్చి అవసరమైన మేరకు యూరియా తీసుకోవాలని రైతులు ఎవరు కూడా యూరియాను నిల్వ చేయకూడదని రైతులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మానస, సొసైటీ సీఈవో శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు కిలారు మనోహర్, మాదిని రవి మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ఐదో రోజూ స్తంభించిన పార్లమెంట్

మొదటి పేజీ తరువాయి)..

వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ అంశంపై సోమవారం (జులై 28న) చర్చ జరుగనుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో 'ఆపరేషన్ సిందూర్'పై చర్చను ప్రారంభిస్తారు. ఈ చర్చలో హోం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో పాటు బీజేపీ ఎంపీలు అనురాగ్ ఠాకూర్, నిషికాంత్ దూబే పాల్గొంటారు.

# ప్రొద్దుటూరులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు, ఆర్థిక విద్యుత్, ప్రణాళిక శాఖమాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన కళ్యాణపు జానకి రామయ్య రూ.60000ల సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్.నున్న నాగయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లికార్జున్, తూములూరి సురేష్, పోనాటి కృష్ణారావు, తూములూరి రంగయ్య, కుర్రం నాగరాజు, ముళ్ళ జార్జి, సైదులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, తదితరులు అందజేశారు.చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# తారక రామారావు పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




ప్రొద్దుటూరులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాపినేని రంగారావు , గ్రామ శాఖ కార్యదర్శి తుడుం కృష్ణ , చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పెంట్యాల పుల్లయ్య , మాజీ గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు పెంట్యాల భారతమ్మ , మాజీ సర్పంచ్ తుడుం రాజేష్, మాజీ ఉపసర్పంచ్ తుళ్లూరు అచ్చయ్య , మాజీ సర్పంచ్ కంబాల వెంకట్ , పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిలివేరు వీరేశాన్ని పరామర్శించిన ముస్లిం సోదరులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన ప్రజాజ్యోతి పత్రిక రిపోర్టర్ చిలివేరు వీరేశం కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. నాలుగు రోజుల క్రితం ఆయన తండ్రి చిలివేరు నరసింహ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ముస్లిం సోదరులు యండి పయాజ్, బాయి అద్వర్, యండి రహీం, షరీఫ్, సోయల్, అబ్దుల్ భారీ, మసూద్, హాజం అలీఖాన్, వాజిద్ తదితరులు వీరేశం నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఓదార్చారు. ఇది గ్రామంలో మతాలకతీత మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. వీరేశం కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపింది.

# సీతంపేటలో చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక, ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కా సిఫార్సు మేరకు సీతంపేట గ్రామంలో పంబ జ్యోతి కి మంజరైన సియం రిలీఫ్ ఫండ్ చెక్ సుమారు రూ.23వేల చెక్‌ను పంపిణి చేసిన శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, ఉపాధ్యక్షులు నారపోగు మల్లయ్య,మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలూరి పుల్లారావు, పోలూరి శ్రీను,మాజీ వార్డ్ మెంబెర్ షేక్ హుస్సేన్,ఇందిరమ్మ కమిటి సభ్యులు జాల శ్రీను, కాంపటి వెంకటేశ్వర్లు, ఆవుల బాబు, సారిక బాబు, నర్సింగుల భిక్షమయ్య,కాశిమల బాబు, సాలె నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నామవరంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన




టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నామవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆర్థిక అక్షరాస్యత అవగాహనా కార్యక్రమంవిజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలోవిద్యార్థులకు సైబర్ నేరాలు, సేవింగ్స్ యొక్క ప్రాముఖ్యత, జీరో బ్యాలెన్స్ అకౌంట్లు వంటి కీలక అంశాలతో పాటు ఇతర మూల భూమికల బ్యాంకింగ్ సేవల గురించి అవగాహన కల్పించబడింది. పాఠశాల విద్యార్థులకు గురించి అవగాహన కల్పించడం చాలా అవసరం మరియు సమయోచితమూ కూడా. ఇది వారు జీవితంలో ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించేందుకు బలమైన పునాది వేస్తుంది.ఆర్థిక లిటరసీ అనేది ధనాన్ని ఎలా సంపాదించాలి, ఆదా చేయాలి, ఖర్చు చేయాలి, పెట్టుబడి పెట్టాలి, అప్పులు తీసుకోవాలి, తిరిగి చెల్లించాలి అనే విషయాలపై అవగాహన కలిగి ఉండటమే. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నాగులవంచ సముదాయం నుండి ఫీల్డ్ ఆఫీసర్, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్, మరియు పాఠశాల ఉపాధ్యాయవర్గం చురుకుగా పాల్గొన్నారు.

# నిరుపేదలకు కాంగ్రెస్ తోడు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



జగన్నాధపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ముగ్గులు పోసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు. చింతకని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో పార్టీ అధికారంలో ఉండి పేదవాళ్ల గురించి ఆలోచన లేకుండా ఇల్లు కట్టిస్తానని మాయమాటలతో పేద ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే పేదవాళ్లు గురించి ఆలోచించింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని అన్నారు. ఈరోజు ప్రతి పేదవాడు పేదంటి కల నెరవేర్చాలని ఆలోచనతో ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలతో పేదవాడికి ఇల్లు కట్టించి ఇవ్వటం జరుగుతున్నది. తెలిపారు. కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, గ్రామ కార్యదర్శి కృష్ణమాచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు అరువురి వెంకటేశ్వర్లు. తోటకూరి హరీష్. తన్నీరు పుల్లయ్య. తాళ్లూరు రమేష్. సింగ్ కిషోర్. గ్రామ ఉపాధ్యక్షుడు యరమాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కాలనీలో ఉచిత వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ రైల్వే కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు .వైద్య శిబిరంలో షుగర్ , బిపి పరీక్షలు నిర్వహించడంతోపాటు మిగతా వ్యాధులకు ఉచితంగా మందులను పంపిణీ చేసినారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదల విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాగులవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణు, ఏఎన్ఎం సుజాత, ఆయాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## భారీ వర్షాల నేపథ్యంలో ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



భారీ వర్షాల దృష్ట్యా, పోలీస్ సూపరింటెండెంట్ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ పలు కీలక ప్రాంతాలను పరిశీలించారు. ఆయన బాన్సువాడ ట్యాంక్‌బండ్, పోలీస్ స్టేషన్ పరిధిలోని మంజీర డ్యాం, అలాగే గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద గుజ్జల్ తండా వాగు మరియు సర్వపూర్ వాగులను సందర్శించారు. ఈ సందర్భంగా, ఎస్పీ రాజేష్ చంద్ర అధికారులకు పలు ముఖ్య సూచనలు చేశారు. ప్రవాహం ఎక్కువగా ఉన్న వాగులు, వంతెనలు దాటవద్దని ప్రజలను కోరారు. అలాగే, ప్రమాదకర పరిస్థితుల్లో సెల్ఫీలు తీసుకోవడం లేదా చేపల వేటకు వెళ్లడం మానుకోవాలని హెచ్చరించారు. ఏదైనా అత్యవసర సహాయం కోసం డయల్ 100కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ తనిఖీలలో గాంధారి ఎస్సై ఆంజనేయులు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం




టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో జిల్లా అథత్వ నివారణ సంస్థ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరము నిర్వహించడం జరిగింది ఈ శిబిరము లో 55 మందిని చూడగా అందులో 9 మందికి బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఒకరికి లుకోమా ను గుర్తించి హైదరాబాద్ సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి పంపడం జరిగింది మిగతా 18 మందికి కంటి సమస్యలను గుర్తించి కంటి అద్దాలు తీసుకోవాలని అలాగే కంటి డ్రాప్స్ మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కిషన్ కార్యదర్శి బాలు కోశాధికారి మారుతి రెడ్డి, డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గుర్తింపు లేని చైతన్య పాఠశాలలో పిల్లలను చేర్పించవద్దు : ఎంఈఓ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల నిర్వహణ గుర్తింపు కొరకు (మరొక సారి కోర్టు ద్వారా) పెట్టుకున్న అభ్యర్థనను జిల్లా విద్యాశాఖాధికారి హై కోర్టు సూచనల మేరకు మరొకసారి పరిశీలించి పాఠశాల నిర్వహణకు సరియైన ధృవపత్రాల సమర్పించనందున తిరస్కరించటం జరిగినది, గుర్తింపులేని పాఠశాలలో విధ్యార్థులను చేర్చవద్దని తెలియజేస్తూ, విధ్యార్థుల భవిష్యత్తుకు ఆటంకం ఏర్పరుచుకోవద్దని విద్యార్థుల తల్లిదండ్రులను బాన్సువాడ మండల విద్యాధికారి పి. నాగేశ్వరరావు శుక్రవారం తెలియజేయటం జరిగినది.

## పిట్లం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ

### నోడల్ అధికారి షేక్ సలాం

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్లం మండల కేంద్రంలోని శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం ఆకస్మికంగా తనిఖీ చేశారు తరగతి గదులలో విద్యార్థులతో కలిసి పాటలు వినడం జరిగింది విద్యార్థులకు ప్రతిరోజు కళాశాలకు వచ్చి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి అని సూచించారు కళాశాలలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులు విజయ్ శేఖర్‌ని అభినందించారు అలాగే ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి హాజరు శాతాన్ని గణనీయంగా పెంచేలా తగు చర్యలు తీసుకోవాలని సూచనలు సలహాలు ఇచ్చారు

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ

### పిఏసిఎస్ చైర్మన్ నాగిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్లం మండల పరిధిలోని చిన్న కొడపగల్‌లో శుక్రవారం జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదేశాల మేరకు నూతన ఆహార భద్రత కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు పిఏసిఎస్ చైర్మన్ నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న తర్వాత అర్హత కలిగిన ప్రతి కుటుంబాలకు అందజేయడం జరుగుతుందన్నారు. పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డు లను త్వరలోనే అందించనున్నట్లు తెలిపారు రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని అన్నారు అర్హత కలిగిన కుటుంబాలకు ఆహార భద్రత కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతల సాయి రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ గులామ్ హుస్సేన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య కటాక్షానికి చిరునామా

# చందిప్ప మరకత లింగ క్షేత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం ఉంది. శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు పోతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. భక్తులను అనుగ్రహించడానికి పరమేశ్వరుడు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిశాడు. ఈ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లి ప్రత్యేకమైంది. ఇక్కడ వైద్యనాథేశ్వరుడిగా కొలువుదీరి ఆయురారోగ్యాలను అనుగ్రహిస్తున్నాడు శివుడు. పర్లి వైద్య నాథుడిని పోలిన బ్రహ్మసూత్రం కలిగిన మరకత శివలింగం చందిప్ప గ్రామంలో ఉంది. చందిప్ప మరకత



### సోమప్ప విశేషాలెన్నో

శివలింగం, పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం ఇలా వివిధ రూపాల్లో దర్శనమిస్తుంది. అందులోనూ మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో మెరిసిపోతూ ఉంటుంది. అరుదైన ఆ మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి శతాబ్దాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉందీ క్షేత్రం. క్రీస్తు శకం 1076-1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించాడని శాసనం ద్వారా తెలుస్తున్నది. క్రీ.శ.1101 సంవత్సరం కార్తిక శు ద్ధ పంచమి గురువారం నాడు ప్రతిష్ట ఉత్సవం జరిగిందని అదే శాసనంలో స్పష్టంగా లిఖించారు. దాదాపు 920 ఏండ్ల చరిత్ర ఉన్న ఈ పురాతన శివాలయం కాలపరీక్షకులోనై శిథిలమైపోయింది. పదిహే నేండ్ల కిందట కొందరు భక్తులు పూనుకొని పునరుద్ధరించారు. నూతన గర్భాలయాన్ని నిర్మించారు. ఆరోగ్య పదాతపర్లిలోని వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి చాలా పోలికలు ఉన్నాయని చెబుతారు పండితులు.

### చందిప్ప శివయ్యను పూజిస్తే..

పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని భక్తుల విశ్వాసం, అసలే శివుడు అభిషేక ప్రియుడు. ఐదు సోమవారాలు కానీ, ఐదు పౌర్ణములు కానీ, ఐదు మాస శివరాత్రులు కానీ మరకత లింగాన్ని అర్చిస్తే సకల కోరికలూ నెరవేరుతాయని విశ్వాసం. పౌర్ణమినాడు లింగాభిషేకం చేసిన జలాలతో స్నానం చేసిన వారికి వైకుంఠప్రాప్తి తథ్యమని చెబుతారు. అంతేకాదు బ్రాహ్మీ ముహూర్తంలో.. అభిషేకిస్తే పరమశివుడి కటాక్షం లభిస్తుందని స్థానిక ఐతిహ్యం.

### భైరవం క్షేత్రపాలం

ఈ ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడు, ఆలయ ప్రాంగణంలో వెలిసిన కాలభైరవుడు ఆవరణను వెయ్యి కండ్లతో రక్షిస్తూ ఉంటాడని చెబుతారు. ఆదివారం కాలభైరవుడిని పూజిస్తే సమస్త గ్రహదోషాలూ తొలగిపోతాయని స్థల పురాణం చెబుతోంది. అంతేకాదు శివుడి కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి ఇక్కడ నాగుపాము రూపంలో సంచరిస్తూ ఉంటాడని ప్రతీతి. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తుంటారు. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న ఈ ఆలయం కొన్నేండ్ల కిందటి వరకూ నిరాధరణకు గురైంది. పండుగలప్పుడు తప్ప భక్తులు వచ్చేవారు కాదు. 2007లో శివరాత్రి సందర్భంగా ఒక భక్తుడు ఆలయంలో అభిషేకం చేశాడు. అప్పుడు శివలింగంపై ప్రసరించిన సూర్యకిరణాలు పరావర్తనం చెందడంతో దానిని మరకత లింగంగా గుర్తించాడు. తర్వాత చందిప్ప చరిత్ర తెలుసుకొని భక్తుల సహకారంతో ఆలయాన్ని పునరుద్ధరించాడు. శ్రావణం, కార్తిక మాసాలలో ఇక్కడ విశేష పూజలు జరుగుతాయి. శివరాత్రి పండుగను ఘనంగా నిర్వహిస్తారు. హైదరాబాద్ చుట్టుపక్కల వాసులు వారాంతంలో వెళ్లిరావడానికి అనువైన: క్షేత్రమిది. మానసిక ఒత్తిళ్లతో కూడిన జీవితంలో ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శన మనోబలాన్ని ప్రసాదిస్తుంది.

### దేవుడి మాన్యం

చందిప్ప ఆలయానికి విక్రమాదిత్యుడి కాలంలోనే వందలాది ఎకరాలు మాన్యాలుగా సమర్పించినట్టు ఇక్కడి శాసనం తెలియజేస్తున్నది. ఆలయ నిర్వహణ, విశేష పూజులు, శివరాత్రి వంటి ఉత్సవాల నిర్వహణకు దాదాపు 254 ఎకరాలు కేటాయించినట్లు అందులో ఉన్నది. ఆలయానికి పశ్చిమ దిశలో 153 ఎకరాలు, తూర్పు దిశలో 2.20 ఎకరాలు, వరి పంట, పూలతోట కోసమని 54 ఎకరాలు, ఆలయ అర్చకులకు, నిత్యాన్నదానం కోసం మరిన్ని ఎకరాలు.. ఇలా అపారమైన మాన్యాలు ఉన్నాయని ఆలయ నిర్వాహకులుపేర్కొన్నారు.

### ఆలయానికి ఎలా వెళ్లాలి?

చందిప్ప క్షేత్రం హైదరాబాద్ నగరం నుండి 48 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. మోహదీపట్నం, పటాన్ చెరు నుండి శంకర్పల్లి వరకు బస్సులో వెళ్లాలి. సికింద్రాబాద్, హైదరాబాద్ రైల్వే స్టేషన్ నుండి శంకరపల్లి వరకు రైలు సౌకర్యం ఉంది. అక్కడి నుంచి చందిప్ప ఆలయానికి ఆటోలు ఉంటాయి.

## ఆత్మగౌరవ గర్జనకు తరలిన బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు లింగంపెట్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం లింగంపేట్ లో జరిగే ఆత్మ గౌరవ గర్జన సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తుండడంతో మండలం నుండి సభకు బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యం, మాజీ వైస్ చైర్మన్ రాజు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పత్తి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ రమేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ ముస్తఫా, నాయకులు జింగురు సురేష్, మల్లేష్, సాయిలు, సంతోష్, శ్యామ్, గౌస్, కొండే సాయిలు తదితరులు పాల్గొన్నారు

## బిక్కనూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిడాక్టర్ ,హేమీమా పర్యవేక్షణలో బిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పిహెచ్‌సి ) అన్ని గ్రామాల్లో "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాన్ని శుక్రవారం విజయవంతంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫీవర్ సర్వే లార్వా సర్వే నిర్వహించారు. మలేరియా, డెంగీ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలోని అన్ని సబ్ సెంటర్లలో అవగాహన సదస్సులు నిర్వహించారు. బిక్కనూర్ పెద్ద మల్లారెడ్డి గ్రామాల్లో గోలకొండ తిరుపతి కిడెంగ్యూ వ్యాధి రావడం జరిగింది. ప్రస్తుతం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికుటుంబ సభ్యులను పరామర్శించిన ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ పాల్గొన్నారు. ఆయన వెంటఆరోగ్య కార్యకర్తలు సతీష్, హేమలత, స్వరూప, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి,ఆశా కార్యకర్తలు ఈశ్వర్,



## బాన్సువాడ నుండి అరుణాచలానికి ప్రత్యేక ఆర్టిసి బస్సు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ ఆర్టీసీ డిపో నుంచి 27న అరుణాచలం గిరి ప్రదక్షణ, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దేవాలయాలకు టూర్ ప్యాకేజీ ఏర్పాటు చేసినట్లు ఆర్టిసి బాన్సువాడ డిఎం సరితా దేవి తెలిపారు 27 మధ్యాహ్నం మూడు గంటలకు బస్సు బయలుదేరి 30 తేదీ రాత్రి 12 గంటలకు బాన్సువాడకు చేరుకుంటుందన్నారు. వివరాలకు 9063408477ను సంప్రదించాలన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘించిన నలుగురికి రిమాండ్

### సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని చిన్నగూడూరు సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నగూడూర్ మండలం జయ్యారం గ్రామానికి చెందిన ఎల్లవుల వీరామల్లు, బొల్లెబోయిన ఉప్పలయ్య, గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన పొన్నం నరేష్ వీరారం జీన్యతండా కు చెందిన ధరవత్ నరేష్ అను నలుగురు వ్యక్తులు కోర్టు వాయిదాలకు హాజరు కాకపోవడంతో కోర్టు నాన్ బేలబుల్ వారెంట్ జారీ చేసిందని వారిని అరెస్టు చేసి తొర్రూర్ న్యాయస్థానం, జడ్జి ముందు హాజరు పరచగా జడ్జి దీరజ్ కుమార్ 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

## పచ్చి దళిత గిరిజన వ్యతిరేకి

మొదటి పేజీ తరువాయి)..

అత్తకు 4000, కోడలుకు 20000 ఇస్తామన్నారు కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని ఎత్తిపట్టారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు, 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు 12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2500 రూపాయలు ఇవ్వడం లేదని, వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని అన్నారు. రేవంత్ రెడ్డి అపరిచితుడు సినిమాలో రాము, రెమో లాగా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అరాచకాలు, దారుణాల నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేది ఒక్క కేసీఆర్ నాయకత్వమే అని ప్రజలకు గుర్తు చేశారు. కెసిఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. కెసిఆర్ ప్రభఉత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడని విమర్శించారు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారన్నారు. కెసిఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటుందని, సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటుందని, రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999